# పెళ్ళికెటుకు

షణ్ముఖశ్రీ



**అడుగడుగునా గుడిలో దేవతల్లా ఆదర్శాలను వల్లిస్తూ, ఆచరణలో పెట్టించే పెళ్ళాం కావాలని కోరుకునేవాళ్ళు కొందరైతే, కేవలం సెక్స్ విషయానికే అనుకునేవాళ్ళు మరికొందరు. ఏమైతేనేం పెళ్ళాం అంటే అందరికీ ఇష్టమే అన్నది నగ్నసత్యం. అయితే, పెళ్ళాంతో పనిలేదంటూ జీవితాంతం బ్రహ్మచారులుగా ఉండేవాళ్ళూ, ఆధ్యాత్మిక ప్రపంచంలో ఆలోచించేవాళ్ళూ, వ్యభిచారమే సదాచారంగా సంచరించేవాళ్ళూ లేకపోలేదు.**

పద్మనాభరావు విషయం మటుకు వీళ్ళం దరికన్నా భిన్నంగా ఉంది. ఎవరైనా పెళ్ళిమాట ఎత్తితే ఇంతెత్తున ఎగిరిపడతాడు. ఎందుకనో ఎవరికీ అర్థం కాదు. అలాగని బృహన్నల బాపతా అంటే అదీకాదు. వయసు ముప్ఫయి దాటింది. స్థూలకాయం. మొహం కాస్త ఇప్పటి సినిమా హీరోల్లానే అనిపించినా, మిగతా శరీరం అంతా మూటమోస్తున్న గాడిదలా ఉంటుంది. నడక పక్కకు వాలిపోతూంటుంది. పూర్వార్జితం బాగా ఉన్నవాడు. ఉద్యోగం సద్యోగంతో పనిలేదు. ఒంటరివాడు. అయినా, ఈ మారిన కాలంలో ఇలాంటివాణ్ణి పెళ్ళి చేసుకోవడానికి ఏ కన్నెపిల్లా ఒప్పుకోవడం లేదు. ఆ కాలంలో అయితే ఆస్తి ఉన్నా లేకపోయినా, పెళ్ళాన్ని పోషించుకోగలడు. మగవాడు, మనవాడు అని అనుకుంటేచాలు. అందచందాలతో పని లేకుండా మగపిల్లలకు ఇట్టే పెళ్ళయిపోయేది. పైగా బాల్య వివాహపు రోజుల్లో అయితే ఇంక చెప్పేదేముంది? చిన్నప్పుడే పిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు కనుక. ఆనాటి చిన్న పిల్లలకు, ఈనాటి చిన్నపిల్లల్లా అంతటి ఆలోచనా ధోరణి ఉండేది కాదు. నేటి పిల్లలు నేటి సమాజపు ధోరణులకు తగ్గట్లుగానే "నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు కూడా నన్ను ప్రేమిస్తున్నావు కదూ!" అన్న మాటల్ని అనడానికి అలవాటుపడ్డారు. అదీ అందమైన పిల్లలతో మాత్రమే అలా అంటున్నారు.

ఎంత గొప్ప నాగరికత. ఆస్తులూ. అంతస్థులూ, అందాలూ, హోదాలూ నేటితరం ఆడవాళ్ళనూ, వాళ్ళను కన్నవాళ్ళనూ అదం గొడుతున్న రోజులైనాయి మరి. పెళ్ళిళ్ళు ఆలస్యం అవడానికి ఇటువంటి ఆశల వల యమే కారణం అని ఎవరికీ అర్థం కాదు. తృప్తి అన్నది అసలు లేదు. ఆడవాళ్ళకూ హక్కులూ. ఉద్యోగాలూ, స్వంత అభిప్రాయాలూ, వచ్చిన తరువాత తమకు నచ్చినవాడు దొరికేదాకా ఆగడానికే సిద్ధపడుతున్నారు. దీనికి తల్లి తండ్రులు ఏమాత్రం అభ్యంతరం చెప్పడం లేదు. కొందరైతే కులమత భాషాభేదాలు అసలు పట్టించుకోవడం లేదు. ఇష్టం లేని ముఖాన్ని చేసుకొని జీవితాంతం ఆ ముఖాన్నే చూస్తూ కూర్చునేకన్నా, ఏ ఉద్యోగమో చేసు కుంటూ జీవితాన్ని గడిపేయొచ్చునన్న భావన కూడా కొందరి ఖామినులలో లేక పోలేదు. ఇటువంటి మహత్తర కారణాలవలన పద్మనాభ రావువంటి వాళ్ళ పెళ్ళి పెద్ద ప్రశ్నే అయింది.

# పుస్తకాలు

## నేనూ – నా రచనలు

రచన : డా. అవసరాల (వింజమూరి) అనసూయాదేవి

పుటలు : 312 వెల : 160/-

ప్రతులకు :

విశాలాంధ్ర బుక్ హౌస్, బ్యాంకు స్ట్రీట్, హైదరాబాద్

జనపదాలే – జానపదులు. అవి హృదయాంతరాలలో నుండి వెలువడినవి.

పల్లెల్లో దాగి ఉన్న జానపద గేయాలకు అలంకరణలు దిద్ది వీటికి సమాజములో ప్రాముఖ్యత కలుగచేయడమే కాక వాటికి ఒక ప్రత్యేక స్థానాన్ని చేకూర్చిన ఘనత జానపద సంగీత కళానిధి, కళా ప్రపూర్ణ డా. అవసరాల అనసూయాదేవిగారికే చెందుతుంది. సంగీత కళా రంగాలకు ఆమె చేసిన ఎనలేని కృషికి ప్రజలూ ప్రభుత్వమూ నీరాజనాలు సమర్పించాయి.

ఆమె రాసిన ఈ 'నేనూ–నా రచనలు' ఆమె జీవితంలో ఎదుర్కొన్న అనేక సంఘటనలను, ఆమె కలుసుకున్న ప్రముఖ వ్యక్తులతో పరిచయాలను మనకు తెలియచేశారు. ఆమె పొందుపరచినవి అక్షరాలు కాదు నిత్య సత్యాలు. ఆమె ఆలోచనలు, జీవితానుభవాలు మనకు కళ్ళకు కట్టినట్లు తెలియ జేశారు. 83 సంవత్సరాల సుదీర్ఘ జీవిత పయనంలో ఆమె కలుసుకొన్న ప్రసిద్ధ కవులు, కళాకారులు, ప్రముఖ వ్యక్తుల గురించిన వివరాలు ఈ పుస్తకం ద్వారా మనం తెలుసుకోగలుగుతాం.

ఇందులో ఆధునిక రచయితలైన విశ్వనాథ, శ్రీశ్రీ, బాపిరాజుల పాటలకు రేడియో, గ్రామ్‌ఫోను రికార్డుల ద్వారా తొలి ప్రచారం కల్పించినది అనసూయా దేవి గారే.

ఆమె మేనమామ గారైన దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు 'దిగిరాను దిగిరాను దివినుండి భువికి' అని మొరాయించినా, ఆయనను నేలపైకి దించి ఆ పాటలు ప్రజల హృదయాలలో నిలిచే విధంగా స్వరాలను కూర్చిన ఘనత అనసూయాదేవిగారిదే.

జానపద గీతాల పూర్వాపరాలను గురించి, లలిత సంగీతం గురించి పరిశోధించి ఆమె చెప్పిన విషయాలు విలువైనవి.




ఇందులో వింజమూరి వేంకటలక్ష్మీ నరసింహారావు, డా. సి.ఆర్. రెడ్డి, దేవులపల్లి, మల్లవరపు విశ్వేశ్వరరావు, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, పద్మావతి షాలీగ్రామ్, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, మునుగంటి వెంకట్రావు, బళ్ళారి రాఘవ, రాయప్రోలు సుబ్బారావు, బాపిరాజు, కె.ఎల్. సైగల్, విశ్వనాథ, బాలాంత్రపు రజనీ కాంతారావు, కాంచనమాల, గిడుగు సీతాపతి, ద్వారం వెంకటస్వామినాయుడు, చిత్తూరు నాగయ్య, సర్వేపల్లి రాధాకృష్ణ, టంగుటూరి ప్రకాశం వంటి ప్రముఖులు స్వదస్తూరిలో ఆమెకు పంపిన దీవెనలు ఇందులో పొందుపరచిన విధం ప్రశంసనీయం.

అదే విధంగా ఆమె బాల్యంలోని ఛాయా చిత్రాలు మరియు నెహ్రూ, కామరాజ్, సర్వేపల్లి రాధాకృష్ణ, ఇందిరాగాంధి, విజయలక్ష్మి పండిట్, కూచ్ బిహార్ మహారాణి, ఎస్.వి. రంగారావు, సావిత్రి, బందా కనకలింగేశ్వర రావు, బెజవాడ గోపాలరెడ్డి, డి.కె. పట్టమ్మాళ్, భానుమతి, బాపు, బాలమురళీకృష్ణ, సి.నా.రె., ఎస్. జానకి, ఎస్.పి. బాలసుబ్రమణ్యం, తమిళనాడు గవర్నరు రామమోహన్‌రావు, బంగారు పాప సినిమా ప్రారంభోత్సవం వంటి ఛాయా చిత్రాలు ఆమె కృషికి నిదర్శనలు.

అనంతమైన ఆమె అనుభవాలతో కూడిన ఈ పుస్తకం సమీక్షించడం అంత తేలికైన పని కాదు. అన్నీ ఆణిముత్యాలే మరి.

జీవితంలో స్వయంకృషితో పైకి రావాలనుకొనే వారికి చేపట్టిన పనిని సవ్యంగా ముగించాలనే పట్టుదల గల వారికి ఉపయుక్తమైన పుస్తకమిది.

ఆమె తన ముందు మాటలో "నేను 'బిగినర్'నీ, వయస్సు 83 ఏళ్ళయితే, వ్రాతలో 8+3=11 ఏళ్ళు మాత్రమే. నేను సైతం నా రచనను ప్రపంచానికివ్వడానికి సాహసించను. 'టేక్ ది ఆర్ట్ అండ్ లీవ్ ది మడ్' అని అంటారు. అది వారి వినమ్రతకు నిదర్శనం.

ప్రతిభావంతురాలైన, ప్రజ్ఞాధురీణ, లలిత జానపద సంగీత సామ్రాజ్ఞి, కళా ప్రపూర్ణ డా. అవసరాల (వింజమూరి) అనసూయాదేవిగారి గురించి పుస్తకం ద్వారా తెలుసుకొనే సదవకాశాన్ని పాఠకులకు కలుగచేసిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి కృషి మెచ్చుకోదగినది.

వీరి నుండి మరి కొంతమంది కళాకారుల గురించిన పుస్తకాలు మరికొన్ని వెలువడుతాయని ఆశిద్దాం.

**– గుడిమెట్ల చెన్నయ్య**

అందువలన పెళ్ళి ఆలస్యం కావడం అనేది ఆడవాళ్ళకే కాదు మగవాళ్ళకు కూడా మామూలైంది..

❋ ❋ ❋

మక్తా పైకం వసూలు చేసుకునేందుకు పాలెం వెళ్ళాడు పద్మనాభరావు. అక్కడ పనులు ఆలస్యం అయ్యేలా ఉండడంతో కొన్నాళ్ళపాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో అక్కడే ఇతని పొలాన్ని కూడా కనిపెట్టుకుని ఉన్న ఇతని దూరపు బంధువు ధర్మారావుగారు ఇతని పెళ్ళి విషయం కదుపుతూ, తమకు బాగా కావాల్సినవాళ్ళ అమ్మాయి ఉందనీ, ఎంతో అణుకువైన పిల్లనీ, ఎంతకాలం ఇలా ఒంటరి జీవితాన్ని గడుపుతావనీ, నువ్వు చూస్తానంటే పెండ్లి చూపులు ఇక్కడే ఏర్పాటు చేయిస్తాననీ, ఒత్తిడి చేశారు. తన ఆస్తిపాస్తుల విషయాల్లో ఆయన తనకు చేదోడువాదోడుగా ఉంటున్నందున ఆయన మాట కాదనలేక మొహమాటంతో ఆ అమ్మాయిని పిలిపించమనీ, తప్పకుండా చూస్తానని చెప్పాడు. ధర్మా

రావుగారు ఆ మర్నాడే పొరుగూరు నుంచి ఆ అమ్మాయిని హడావిడిగా పిలిపించారు వాళ్ళ వాళ్ళతో. ఆ సాయంత్రమే పెండ్లిచూపుల కార్యక్రమం ఆరంభం అయింది.


"పేరు పంకజం. ఇంటర్ చదివింది. సంగీతం పెద్దగా రాకపోయినా, ఇటీవలే విడుదలైన సినిమా పాటలు పాడడం వచ్చు. పాడించమంటారా?" ఆ అమ్మాయి తండ్రి తన కూతురు ప్రతిభను తెలియపరిచాడు.

"అక్కర్లే అవసరం లేదండీ!" అంటూ ఆమె ముఖాన్ని వీక్షించాడు. ఒకటికి రెండుసార్లు. ముఖం విద్దూరంగా ఉన్నా, పర్సనాలిటీ మాత్రం అతని పర్సనాలిటీకేమాత్రం తీసిపోదు. చక్కగా బొద్దు కిందకు చీరకట్టి, పెద్ద హూండీపైన వస్త్రం కట్టినట్లుగా పమిట కప్పుకొని, నిండుగా చేతులకు గాజులు, పెద్ద కుంకుమ బొట్టు, మెళ్ళో నెక్లస్, గొలుసు, కాళ్ళకు పట్టాలూ, బంగారు వడ్డాణం, తల్లో నిండుగా పూలు పెట్టుకుని కూర్చోనుంది పంకజం.

పద్మనాభరావుకు ఆమెలో తనను ఆకర్షించే లక్షణం ఒక్కటీ కనిపించలేదు. తను ఎలాగున్నా తనకు కాబోయే భార్య చాలా అందగత్తె కావాలనే కదా! ఇన్నాళ్ళూ ఆగాడు. అలాంటప్పుడు ఇలాంటామెను ఎలా చేసుకోగలడు? ఎన్ని విధాలుగా ఆలోచించినా ఆ అమ్మాయి అతనికి నచ్చలేదు. పెద్దవాళ్ళు చెప్పినట్లుగా 'కార్యేషుదాసి' అనుకుందామా అంటే, పనిచేయడానికి ఒళ్ళు వంగేలా లేదు. 'కరణేషు మంత్రి' అనుకుందామా అంటే ఏ ఆలోచనా రాని అవతారంలా కనిపిస్తోంది. పోనీ కనీసం 'శయనేషు రంభ' అనుకుందామా అంటే ఆ ముఖాన్ని చూస్తే మోహం కలగక పోగా తనకున్న మగ లక్షణం కూడా మాయమవుతుందేమోననిపిస్తోంది. ఇలా ఆలోచనలో పడ్డ అతనికి ఆమె 'శయనేషు రొంప'లానే అనిపిస్తోందిగానీ 'రంభ'లా అనిపించడం లేదు. ఏం చేస్తాడు పాపం మౌనంగా ఉండిపోయాడు ఇక అటువైపు చూడకుండా.

"ఏమిటో ఆలోచిస్తున్నారు?" అన్న ధర్మారావుగారి మాట విని ఈ లోకంలోకి వచ్చాడు పద్మనాభరావు.

"అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళండి. నా నిర్ణయాన్ని మా ఊరెళ్ళాక ఓ వారం పది



## కొత్త శిశువు!

ఈ రోజు ఇంతటితో ఉంచుకోదు
రేపటి ఎర్రరోజాలు పుట్టించడానికి
శిశిరాలూ చైత్రాలూ ఛేదించుకొని
ఒక సరికొత్త ఋతువులా
నేలతల్లి ఒడిలో
రాక్షసి బొగ్గులో వజ్రంలా
ఒక వుక్కిరి బిక్కిరి శిశువు
ఊపిరి పీల్చుకుంటాడు...
రథం ఎక్కినవాడు
వెను తిరిగి చూడడు
వూపిరే చేతనగా ఎదుగుతాడు
అప్పుడే నిజమైన సంక్రాంతులు
వస్తాయి! పూస్తాయి! పరిమళిస్తాయి!!
ఈ రోజు ఇంతటితో వూరుకోదు!
నువ్వే శిశువుగా ఎదుగుతావు..
ఎవరెస్టుతో పోటీగా..
సంక్రాంతి సాక్షిగా..

– గుడిమెట్ల గోపాలకృష్ణ

రోజుల్లో తెలియపరుస్తాను" అంటూ లేచాడు. వెంటనే నచ్చలేదని చెబితే బాగోదని.

"అలాగే" నంటూ వాళ్ళు అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళారు.

మిగతా పనులన్నీ పూర్తి చేసుకొని స్వంత ఊరు ప్రయాణమైనాడు పద్మనాభరావు తన పెళ్ళి ఈ జన్మలో అవుతుందో కాదో అనుకుంటూ.

ఊళ్ళోకి అడుగుపెట్టేటప్పటికి రాత్రి ఏడుగంటలైంది. పవిత్రమైన, ఎంతో రుచికర, శుచికర, శాఖాహార గుబాళింపు ఫలహారశాల అన్న బోర్డు చూసి ఆగాడు పద్మనాభరావు. ఆకలి దంచేస్తుంటే వెంటనే లోపలికి అడుగు వేశాడు. రద్దీగా లేని చోటు చూసుకొని కూర్చున్నాడు. ఇతని ముందు ఓ నాగరిక యువకుడు కూర్చునున్నాడు. రవ్వదోసెకు ఆర్డరిచ్చాడు పద్మనాభరావు. సర్వర్ లోపలికి వెళ్ళి ఆర్డరిచ్చి, అక్కడున్న షోకేసు ముందు నిల్చున్నాడు. పద్మనాభరావు ఆ సర్వర్‌ను చూస్తున్నప్పుడు, అతను తన రెండు వేళ్ళనూ ముక్కులో పెట్టుకొని పొక్కులు తీసుకుంటున్నాడు. ఆ దృశ్యాన్ని చూసిన పద్మనాభరావుకు చాలా అసహ్యమనిపించింది. లోపలికి వెళ్ళి చేతులు శుభ్రంగా కడుక్కొని వచ్చి అప్పుడు సప్లయ్ చేస్తే బాగుంటుందనిపించి, అతనివైపే కన్నార్పకుండా చూస్తూ కూర్చున్నాడు. ఇంతలో ఒక బాల కార్మికుడు లోపల్నుంచి ఒక ప్లేటులో చపాతీ తెచ్చి షోకేసు మీద పెట్టాడు. ఈ సర్వర్ ఆ షో కేసులోనే ఉన్న మరో ప్లేటు తీసుకొని, ఇప్పటివరకూ ముక్కులో ఆడించిన చేతితోనే ఆ చపాతీని ఈ ప్లేటులో వేసుకొని, కుర్మా

వగైరాలతో నింపి తీసుకొచ్చి పద్మనాభరావు ముందు కూర్చున్న యువకుని ముందు పెట్టాడు. ఆ యువకుడు కూడా ఈ సర్వర్ చేస్తున్న అనాగరిక చర్యలను చూసే ఉన్నాడు. అయినా ఏమాత్రం అసహ్యించుకోకుండా,

దానిని ఒక ఆధునిక ఆరోగ్యకరమైన సదాచారంగా భావించి, ఆరగించడం ఆరంభించాడు. ఈ దృశ్యాన్ని చూసిన పద్మనాభరావుకు తల తిరిగిపోయింది. ఈ సర్వర్ లోపలికి వెళ్ళగానే, అక్కడ క్షణం కూడా కూర్చోకుండా ఏదో జ్ఞాపకమొచ్చిన వాడిలా లేచి హడావిడిగా బయటపడ్డాడు. బయటకు రాగానే కనిపించిన పండ్ల బండి దగ్గర ఆగి రెండు యాపిల్స్, అరడజను అరటిపళ్ళు కొనుక్కొని తిని, ఆ పక్కనే ఉన్న సోడా బండీ దగ్గర ఓ సోడా తాగి ఇంటిముఖం పట్టాడు. దారిలో మళ్ళీ పెళ్ళిని గూర్చిన ఆలోచనలు. తను చూసిన సంబంధం ఖాయం చేసుకోవడానికి గల అభ్యంతరాలు అందచందాలే కదా! అయినా తను అందగత్తెనే చేసుకోవాలనుకున్నప్పుడు. అలా చేసుకుంటే తన స్నేహితులందరూ నవ్విపోరూ! ఏమైనాసరే అందమైన అమ్మాయి దొరికేంతవరకు పెళ్ళిని వాయిదా వేసుకోవాల్సిందే అన్న నిర్ణయానికి వచ్చాడు. తృప్తిగా ఇంట్లోకి అడుగుపెట్టాడు.

❋ ❋ ❋

పద్మనాభరావుకు సాయంత్రం పూట

పార్కులోకి వెళ్ళి అక్కడి అరుగుమీద కూర్చుని నిద్రపోతున్న స్టయిల్లో వేరుశనగకాయలు తినడం అలవాటు. ఆనాడు కూడా అలానే కూర్చున్న సమయంలో అతని మిత్రులు కొందరు అతని చుట్టూ చేరారు.

"ఒరే నాభం నీ స్టయిల్ ఏం లాభం లేదురా?" ఒకడు.

"ఇంత డబ్బున్నా ఏం లాభంరా? ఏ అందమైన అమ్మాయి నిన్ను పెళ్ళిచేసుకుందుకు ఇష్టపడటం లేదాయె" మరొకడు.

"కొంచెమన్నా ఆడగాలి తగలందే, ఆ థ్రిల్లే మిటో ఎప్పటికి తెలుస్తుందిరా!" కొంటెవాడు.

"నీ జాతకం ఎవరికన్నా చూపించరా? అసలు పెళ్ళియోగం ఉందో లేదో?" జాతకాల పిచ్చిగాడు.

వేరుశనగకాయలు తినడం పూర్తికాగానే పద్మనాభరావు ఒకసారి ఊపిరి పీల్చుకుని వదిలి నోరు తెరిచాడు. సాధారణంగా అతను మాట్లాడుతుంటే నోటి తుంపరలు, నోటీసు లేకుండా ఎదుటివాళ్ళ నోళ్ళమీద పడతాయి. ఈ అనుభవంతో వాళ్ళంతా అతనికి కాస్త దూరంగా జరిగారు. కొందరు ఖర్చీఫ్లు అడ్డం పెట్టుకున్నారు.

"వాగడం అయిందా? ఇంకేమన్నా ఉందా?" ఎదురు ప్రశ్న వేశాడు పద్మనాభ రావు.

"ఏం వాగినా నీ మంచికోసమేగా!" అన్నాడు ఒకడు.

పద్మనాభరావు తను చూసిన సంబంధం గురించి వాళ్ళకు వివరించాడు. మారు మాట్లా డకుండా ఒప్పేసుకోమని అందరూ సలహా ఇచ్చారు. తను అందాలరాశినే చేసుకోవాలను కుంటున్న సంగతి వాళ్ళకు చెప్పాడు.

"నీదంతా ఒన్ వే ట్రాఫిక్గా ఉంది. నువ్వేమంత అందంగా ఏడిశావని ఏ అందగత్తె నిన్ను వరిస్తుందనుకుంటున్నావ్" అంటూ ఎత్తిపొడిచాడు మరొకడు.

"నేనెలాగూ అందంగా లేను. కనీసం నాకొచ్చే భార్య అయినా అందంగా ఉంటే నాకు పుట్టే పిల్లలన్నా అందంగా పుడతారు. అందం లేకపోతే జీవితంలో ఆనందమే లేదు" అంటూ అరుగుమీంచి లేచాడు పద్మనాభరావు. అప్ప టికే బాగా చీకటిపడింది. వాళ్ళూ లేచారు.

"ఏం చేస్తావు? నీ కర్మ. ఇలానే నోట్లో వేలేసుకొని అందగత్తె కోసం ఎదురు చూస్తుందు" అన్నాడు ఒకడు.

"ఆడదైతే చాలనుకోవాలిగానీ, ఐశ్వర్యా రాయ్ కావాలనుకుంటే ఎలా? ఈ జన్మలో నీ పెళ్ళి మేం చూడలేం" అన్నాడు మరొకడు.

"మేం కూడా నీలానే అనుకొని కూర్చొ నుంటే, మాగతేమయ్యేదో?" కొంటెవాడు.

ఇలా తలా ఓమాటా అని, తలో దిక్కుకూ వెళ్ళారు. పద్మనాభరావు కూడా త్వరత్వరగా ఇంటికి వెళ్ళి, గబగబా నాలుగు మెతుకులు వండుకు తిని, సెకండ్ షో సినిమాకని బయల్దే రాడు. గుడ్డి దీపాల వెలుగులో భుక్తాయాసంతో నడిచి వెళ్తున్న పద్మనాభరావు దగ్గరకు ఓ రౌడీ లాంటి మనిషి ఆ పక్క సందులోంచి వచ్చి పలకరించాడు. హడలిపోయాడు పద్మనాభ రావు.

"మీతో పనుంది ఓ మారు ఈ సందులోకి వస్తారా?" అన్నాడు అసలే రౌడీలా ఉన్నాడు. వెళ్ళకపోతే ఏమోతుందోననుకొని, వెళ్ళాడు అతనితో. అతను అక్కడ ఓ ఇంటి దగ్గరకెళ్ళి తలుపు తట్టాడు. శృంగారాన్ని రంగరించి పోసి నట్లు యవ్వనంలో మిలమిలా మెరిసిపోతూ ఓ అమ్మాయి బయటకు వచ్చింది.

"అయ్యగార్ని లోపలికి తీసుకెళ్ళి మర్యాదలు చెయ్యి" అంటూ పద్మనాభరావును లోపలికి నెట్టి అతను బయటకు వెళ్ళి పోయాడు.

పద్మనాభరావుకు అంతా అయోమయంగా తోచింది. ఆ అమ్మాయి లోపల మరో గదిలోకి చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళింది. అక్కడ మల్లెల గుభాళింపు, అగరొత్తుల మత్తు, సెంట్ వాసనలు అతణ్ణి ఉక్కిరిబిక్కిరి చేశాయి.

"ఏమిటాలోచిస్తున్నారు? అనుకోకుండా ఇలాంటి చోటికి వచ్చానేమిటా అనా? ఫరవాలేదు. మీ దగ్గర ఇప్పుడు క్యాష లేకపోయినా ఇబ్బంది లేదు. తరువాత ఇవ్వచ్చు. లేదా మీ మెళ్ళోని ఆ బంగారు గొలుసు, ఉంగరాలూ చాలు. ఏదో పనిమీద వెళ్తుంటే మా మనిషి మిమ్మల్ని ఇక్కడకు లాక్కొచ్చాడు, అవునా?" అంది తీయగా ఆ అమ్మాయి.


"నన్ను వెళ్ళనీ! నేను సినిమాకు వెళ్ళాలి" అన్నాడు విషయం అర్థమైన పద్మనాభరావు.

"ఆ సినిమాలో ఏముంటుంది? అంతకన్నా అందమైన సినిమా నే చూపిస్తాగా" అంటూ అతన్ని బలంగా బెడ్మీదకు లాగి, నగ్న



## ఆ పిలుపు రహస్యం!

ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ అమీర్ఖాన్ను 'మాస్టర్జీ' అంటూ గౌర వంగా పిలుస్తుంది. ఇంతకీ ఐశ్వర్యకి అమీర్ ఖాన్ ఎలా మాస్టర్ అయ్యాడో, ఎందుకు అలా పిలుస్తుందో అర్థంగాక చాలామంది విలేఖరులు బుర్రలు బద్దలుకొట్టుకున్నారు. ఐశ్వర్యని కలిసి ఆ విషయం అడిగితే "ఓస్! అదా! దానిలో పెద్ద రహస్యమేముందండీ!" అంటూనే ఆ గుట్టు బయటపెట్టింది. "నేను, అమీర్జీ రెండు స్టేజ్షోల్లో పాల్గొన్నాము. రిహార్సల్స్ అప్పుడు ఆయనలో ఒక గొప్ప గుణాన్ని చూశాను. అది బోధించే పద్ధతి. ఆయన మంచి టీచరండీ! రిహార్సల్స్లో నాకు కష్టంగా అనిపించిన పనిని, ఎంత సులభం చేసి చెప్పారో తెలుసా? అందుకే ఆయన్ని అప్పటి నుంచి 'మాస్టర్జీ' అంటూ గౌరవంగా పిలుస్తుంటాను" అని చెప్పింది 'మరి అమీర్ సినిమాలో ఎందుకు నటించ లేదని' అడిగితే మాత్రం గట్టిగా ఓ నిట్టూర్పు విడిచి "దాని తప్పు నాదే! నా పర్సనల్ ప్రాబ్లం వల్ల నేను ఆయన నిర్మిస్తున్న సినిమాలో నటించలేకపోయాను. అం దుకు సారీ కూడా చెప్పాను లేండి!" అని ఉన్నమాట చెప్పింది.



# విజ్ఞానం-వివేకం

**న్యూ**యార్కు పట్టణంలోని ఒక స్కూలులో ఆరవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని ప్రపంచ విఖ్యాతి గణించిన శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌కి జనవరి 19, 1936న ఒక ఉత్తరం రాసింది. ఆ విద్యార్థి తన లెటరులో శాస్త్రవేత్తలు అసలు ప్రార్థనలు చేస్తారా? చేస్తే దేనికోసం చేస్తారు? అని అడిగిన ప్రశ్నలకి 24న సమాధానం ఇచ్చారు ఐన్‌స్టీన్. దాంట్లో ఆయనిలా రాశారు–

"నీవడిగిన ప్రశ్నకు నాకు చేతనైనంత సరళంగా జవాబివ్వటానికి ప్రయత్నిస్తాను. శాస్త్ర వేత్తల ప్రయోగాలు, సృష్టిలో జరిగే కార్యక్రమాలు ప్రకృతి సూత్రాల మీద ఆధారపడి ఉంటాయనే సిద్ధాంతం మీద వారికున్న విశ్వాసం తెలియచేస్తాయి. ఈ కారణంగానే శాస్త్రవేత్తలు సృష్టిలో మార్పులు ఒక ప్రార్థన వల్ల లేదా పరమాత్ముని ఆరాధన ఫలితంగా గాని జరుగుతాయని నమ్మలేరు.

కానీ పరిశీలిస్తే సృష్టి కారణ సూత్రాల మీద మనకున్న జ్ఞానం అసంపూర్ణం. పైగా సృష్టి లీలలు ముందుగానే నిర్ధారణ చేయబడ్డ సూత్రాల మీద ఆధారపడి ఉంటాయి అను నమ్మకం కూడా ఒక విశ్వాసం మీద ఆధారపడినదే. శాస్త్రవేత్తలు తమ ప్రయోగాల్లో పొందుతున్న సఫలమే వీరిలో ఈ నమ్మకాన్ని ధృవపరుస్తోంది.

మరో విధంగా చూస్తే శాస్త్ర అన్వేషణలో నిమగ్నులైన ప్రతి శాస్త్రవేత్తా ఈ సృష్టి వెనుక మానవునికి అతీతమైన ఏదో ఒక శక్తి వున్నదని గ్రహిస్తాడు. పరిమిత జ్ఞానంతో వున్న శాస్త్రవేత్త ఈ సత్యం గ్రహించిననాడు ఆ శక్తికి తల వంచుతాడు.

ఈ విధంగా శాస్త్ర అన్వేషణ సాగిస్తే అది కూడా ఒక విధమైన ధార్మిక శక్తికి దోహదమిస్తుంది. కానీ ఈ శక్తికి మూఢనమ్మకాలతో కూడిన దైవభక్తికి తేడా వుంది." అన్నారాయన. **– సేకరణ : వి.కె.మోహన్**

ప్రదర్శనం ఆరంభించింది. పద్మనాభరావుకు ఆమె నగ్నభాగాల్ని చూశాక, ఇంకా ఏదో తెలియని కంగారు కలిగింది. ఆమె ఎడమ తొడమీద ఉన్న పుట్టుమచ్చను చూశాడు.

"ఆడవాళ్ళకు ఎడమ తొడమీద పుట్టుమచ్చ ఉంటే అదృష్టం కలిసి వస్తుందంటారు. నువ్వెంతో అదృష్టవంతురాలివి. నన్ను విడిచిపెట్టు" అంటూ లేవబోయాడు.

"ఎంత మంచి మాట చెప్పారు" అంటూ తన వక్షాన్ని అతని వక్షానికి బాగా అదిమి గట్టిగా కౌగలించుకొని క్షణకాలం అతణ్ణి ఉక్కిరిబిక్కిరి చేసేసింది. ఇటువంటి విషయాలకు అతను కొత్త అని గ్రహించింది. తనే అతణ్ణి రెచ్చగొడుతూ, అతని మీదపడి, ఎక్కడ పడితే అక్కడ ముద్దుల వర్షం కురిపించింది. అతని వాలకాన్ని చూసి బాగా డబ్బున్నవాడని ముందే గ్రహించింది. ఏమైనా పద్మనాభరావు అంత సులభంగా తొందరపడే మనిషి కాకపోవడం వలన, వయసు విజృంభించమంటున్నా, మనసు మాత్రం విశ్రాంతి తీసుకోమంటోంది. అతని మనసులోకి టీవీలు, రేడియోలూ, పేపర్లు పదేపదే ఏకరువుపెట్టే "ఎయిడ్స్‌ను నిరోధించండి. వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండండి. పరస్త్రీతో సంభోగం సర్వదా సుఖరోగం. ఎయిడ్స్ వచ్చిందా ఎగిరిపోతావ్. ఇల్లాలితో సంగమం సల్లాప సంగీతం" అంటూ చేస్తున్న నినాదాలన్నీ ఒక్కసారిగి అతణ్ణి భయభ్రాంతుణ్ణి చేశాయి. వాటి ధాటికి తట్టుకోలేకపోయాడు. అలాగని కామోద్రేకాన్నీ కాదనలేకపోతున్నాడు. అతని శరీరాన్ని చెమటలు కమ్మాయి. ఆమెను విడిచి దూరంగా వచ్చాడు.

"ఏమిటి భయమా? నాకే రోగాలూ లేవు. కొత్తగా ఈ వృత్తిలోకి వచ్చినదాన్ని ఎయిడ్స్ గురించా మీ ఆందోళన" అంది ఎంతో రిలాక్సుగా. డబ్బివ్వకుండా ఆ రౌడీ వెళ్ళనివ్వడన్న భయాందోళనతో ఉన్న పద్మనాభరావుకు ఈ మాటలేం వినిపించడం లేదు. ఆమె కోరిన గొలుసూ, ఉంగరాలు తీసి, మంచంమీద పెట్టి, దుస్తులు సరిచేసుకొని బయటపడే ప్రయత్నంలో ఉన్నాడు. మొదటిసారిగా వచ్చిన కస్టమర్ని మళ్ళీ మళ్ళీ వచ్చేలా చేయాలంటే అనేకరకాలుగా ఆకర్షించాలి. అందుకని ఆ పిల్ల నానా తంటాలు పడుతోంది.

"వెళ్ళకండి ఏం భయం లేదు. ఈ నిరోధ్ ఉపయోగించండి. నాకు అభ్యంతరం లేదు. చాలామంది నా కస్టమర్స్ దీన్ని ఉపయోగిస్తారు" అంటూ నిరోధ్‌ను దిండుకింద నుంచి తీసి ఇవ్వబోయింది.

"నాకు నిరోధూ వద్దూ, నీ రోగమూ వద్దు" అంటూ గబగబా తలుపు తీసుకొని బయట పడ్డాడు పద్మనాభరావు బ్రతుకు జీవుడా అనుకుంటూ. సినిమా మాటను మరిచిపోయి ఇంటికి చేరాడు. చేరాడేకానీ కంటిమీద కునుకు లేదు. తను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వివాహం చేసుకుతీరాలి. లేకపోతే ఇలాంటి సందర్భమేదైనా పొరపాటున జరిగితే ఇంతే సంగతులు. అనుకుంటూ వణికిపోసాగాడు. "ఎన్నాళ్ళని బజారు తిళ్ళు తింటూ, అనుకోకుండా తారసపడే ఈ బజారు మనుషులను చూసి భయపడుతూ జీవితాన్ని వెళ్ళబుచ్చగలడు. తన స్నేహితులు చెప్పినట్లు తన అవసరాలకు ఇంటిపట్టున ఉండే ఆడదైతే చాలనుకోవాలిగానీ, అందగత్తె కావాలని కోరుకోవడం అత్యాశే అవుతుందనుకున్నాడు. అయినా తనుమాత్రం అందగాడా? "భోజ్యేషు రోత,, శయనేషు రొంప" అయినా ఫరవాలేదు. అందరికీ శాస్త్రాల్లో చెప్పిన లక్షణాలున్న భార్యలే దొరుకుతారా? పెళ్ళిచేసుకున్నాక వాళ్ళే శాస్త్రాల్లో చెప్పినట్లుగా మారిపోతారు. అన్నిటికన్నా శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యం. ఆ ఆరోగ్యం అర్ధాంగి వలననే వస్తుంది. అందుకే మగవాళ్ళంతా పెళ్ళిళ్ళు చేసుకొని ఏకపత్నీవ్రతులు కావాలి. ఎయిడ్స్‌ను తరిమికొట్టాలి". అంటూ ఏకధాటిగా ఆలోచించిన పద్మనాభరావు తను పంకజాన్ని వివాహం చేసుకోదలచినట్లుగా ఆ మర్నాడే ధర్మారావుగారికి ఫోను చేశాడు.

అసలు పద్మనాభరావుని గాభరా పెట్టి మనసు మార్చుకునేలా చేసిందీ, సమయం చూసి తన మనిషిచేత వేశ్య ఇంట్లోకి గెంటించిందీ ధర్మారావేననీ, పద్మనాభానికి తెలియనే తెలియదు. ❋